21న 'జీ మహోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి: ప్రముఖ టెలివిజన్ ఛానెల్ జీ తెలుగు విజయవంతంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 21 ఆదివారం నాడు . 'జీ మహోత్సవం పేరుతో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు.టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల, యంగ్ సెన్సేషన్? నవీన్ పొలిశెట్టి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జీ తెలుగు 18వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం, జీ తెలుగు మహోత్సవం మే 21న సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో మాత్రమే ప్రసారం కానుందన్నారు.గత 18 సంవత్సరాలుగా జీ తెలుగు ఛానల్?ని ఆదరించిన తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు వినోదం పంచేందుకు వార్షికోత్సవ వేడుక ఘనంగా జరగనుందనీ, సరికొత్త కార్యక్రమాలు, సీరియల్స్‌తో ప్రేక్షకులకు వినోదం పంచడంతోపాటు డాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలోని మాణిక్యాలను వెలికితీసే కార్యక్రమాలతో టెలివిజన్? చరిత్రలో సరికొత్త ఒరవడి జీ తెలుగు సృష్టించిందని చెప్పారు. తెలుగు ప్రేక్షకుల అశేష ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు వారి అభిమానానికి గుర్తుగా జీమహోత్సవంవేడుకను అంతులేని వినోదంతో అంగరంగ వైభవంగా నిర్వహించనుందన్నారు.

మే 31 నుండి నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- ఏర్పాట్లపై అధికారులతో జేఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి: నారాయణవనం శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు మే 31 నుండి జూన్ 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తామని జేఈవో శ్రీ వీరబ్రహ్మం చెప్పారు.బ్రహ్మోత్సవాల నిర్వహణపై గురువారం సాయంత్రం నారాయణవనం ఆలయంలో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జేఈవో మీడియాతో మాట్లాడారు . శ్రీపద్మావతి అమ్మవారి జన్మస్థలమైన నారాయణ వనంలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో జూన్ 4వ తేదీ గరుడ వాహనం, 7వ తేదీ రథోత్సవం కల్యాణోత్సవం జరుగుతాయని అన్నారు. ఈ రెండు రోజుల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు హాజరవుతారన్నారు. భక్తులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఏర్పాట్లపై సమీక్ష బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు వాహనసేవలు నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని జేఈవో శ్రీవీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు . గరుడ వాహనం, రథోత్సవం, స్వామివారి కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈరెండు రోజులు భద్రత, వైద్య సేవల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జేఈవో ఆదేశించారు . వాహనాలు, రథం ఫిట్నెస్ పరిశీలించాలని ఆదేశించారు. ఆలయంతో పాటు పరిసరాల్లో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేయాలన్నారు. గటాటోపం, ఆలయంలో రంగవల్లులు, విద్యుత్ అలంకరణలు ఆకట్టుకునేలా చేయాలన్నారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్వీ బీసి లో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రోమోలు ప్రసారం చేయాలని శ్రీవీరబ్రహ్మం చెప్పారు. అనంతరం ఆయన ఆలయం ఎదురుగా ఉన్న పురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న బావినిపరిశీలించిఇక్కడిబావి,వాటర్ ట్యాంకు శుభ్రం చేయాలని ఆదేశించారు. పుష్కరిణిలో చెత్తను తొలగించి శుభ్రం చేయాలన్నారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జేఈవో శ్రీ వీరబ్రహ్మం బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఎస్ఈ లు శ్రీ సత్యనారాయణ, శ్రీ వెంకటేశ్వర్లు, రవాణా విభాగం జి ఎం శ్రీ శేషారెడ్డి ,పీఆర్వో డాక్టర్ రవి, డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, డిఎఫ్వో శ్రీ శ్రీనివాస్, విజివో శ్రీమనోహర్ , ఈఈ శ్రీమనోహర్, డిప్యూటీఈఈ శ్రీరాఘవ య్య, సీనియర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నర్మద, డాక్టర్ కుసుమ కుమారి ఈ సమీక్షలో పాల్గొన్నారు.

రీ సైక్లింగ్ కోసం ఆర్.ఆర్.ఆర్ కేంద్రాలు: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం నగరంలోని స్వచ్ఛంద సంస్థలు, అపార్ట్మెంట్స్, స్కూల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులతో కమిషనర్ హరిత ఐఏఎస్ ప్రత్యేకంగా సమావేశమైనారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో నా జీవితం, నా పట్టణం పర్యావరణం కోసం జీవన విధానంలో భాగంగా లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రారంభించడం జరిగిందని, ఇందులో స్వచ్ఛ భారత్ మిషన్ వారు చేపట్టిన ఆర్.ఆర్ .ఆర్, రెడ్యూస్ - రీసైకిల్ - రీయూజ్ ప్రక్రియకు ప్రజలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఉపయోగపడే పాత దుస్తులు, బొమ్మలు, ప్లాస్టిక్, ఇతర వస్తువులను పెద్ద ఎత్తున సేకరించనున్నట్లు తెలిపారు. పాత వస్తువుల సేకరణ కోసం తిరుపతి నగరంలోని ముఖ్యప్రాంతాల్లో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. స్థానికంగా ఉండే ప్రజలు, సంస్థలు చైతన్యవంతులై తమ వద్ద నిరుపయోగంగా ఉండి రీసైక్లింగ్‌కు ఉపయోగపడే వస్తువు లను ఆయా కేంద్రాలలో అందజేయాలన్నారు. మేరీలైఫ్ మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు నోడల్ అధికారులను కూడా నియమించినట్టు కమిషనర్ తెలిపారు. కరకంబాడి రోడ్ ట్రాన్స్‌పర్ స్టేషన్, భాలాజీకాలని ట్రాన్స్‌పర్ స్టేషన్, అన్నమయ్య సర్కిల్, ఫిష్ మార్కెట్ వెనకాల సచివాలయం, శ్రీనివాసం ప్రక్కన, ఇందిరామైదానం వద్ద ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల్లో ప్రజలు తమకు ఉపయోగపడని వస్తువులను అందించాలన్నారు. సేకరించిన వస్తువులను ఆయా కేంద్రాల వద్దనే ఉపయోగపడేవారికి అందివ్వడం జరుగుతుందని, మిగిలిన వస్తువులను తుకివాకం డ్రై వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ద్వారా రీసైక్లింగ్ చేసి పునర్వినియోగంకి తీసుకిరావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి, అసోసియేషన్ నిర్వహకులు మంజునాథ్, విశ్వనాథ్ రెడ్డి, కె.వి.చౌదరి, వెంకటేశ్వర రావు, విశ్వనాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

25న నియోజక వర్గ స్థాయిలో విద్యార్థుల,పాఠశాల మేనేజ్మెంట్‌లకు సన్మానాలు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఎస్ఎస్ సి ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాపర్ లుగా నిలిచిన ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాలను నియోజక వర్గ స్థాయిలో, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లుగా గురువారం మధ్యాహ్నం గౌ. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సంబంధిత కార్యదర్శులు అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఆర్ఐవోలతో వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియేట్ లలో మెరుగైన ఫలితాలు సాధించి టాపర్ లుగా నిలిచిన విద్యార్థులను, పాఠశాల యాజమాన్యం ను సన్మానం చేసే కార్యక్రమాలను ఎంతో పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు.తిరుపతి జిల్లా నుండి ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియేట్ పరీక్షలలో ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి మెరుగైన ఫలితాలు సాధించిన టాపర్ విద్యార్థులను వారి తల్లి తండ్రులను, పాఠశాల యాజమాన్యం ను సన్మానం చేసే కార్యక్రమాలను నియోజక వర్గ స్థాయిలో ఈ నెల 25 న, జిల్లా స్థాయి కార్యక్రమాన్ని 27 న, రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానంలో ఎస్ ఎస్ సీ లో టాపర్లుగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు వరుసగా రూ. 50,000, రూ. 30,000, రూ.10000 అందజేయ బడుతుందని తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు, సన్మానం ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు పాల్గొంటారని వీటిని అధికారులు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి విశ్వనాథ్ నాయక్ డిప్యూటీ డిఈఓ రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ

విశాలాంధ్ర - పలమనేరు: మున్సిపాలిటీకి పరిధిలోని ఓల్డ్ పేట-1సచివాలయ పరిధిలోని 16 వవార్డు నందు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ,ఎంపీ రెడ్డెప్ప గారితో కలిసి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.16 వ వార్డు పరిధిలోని రాధాబంగ్లా, శ్రీనగర్ కాలనీ, మిషన్ స్కూల్ స్ట్రీట్,టికే స్ట్రీట్, నరసింగరావు స్ట్రీట్, సిల్క్ ఫామ్, ప్రాం తాలకు సంబంధించి గురువారం 562 గృహాలను సందర్శించి ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని లబ్ధి వివరాలతో కూడిన బుక్లెట్లను అందివ్వడం జరిగింది.ఇంతకుముందు ఈ వార్డుకు సంబంధించిన రాధబంగ్లా ప్రాంతం నందు పర్యటించినప్పుడు రోడ్లు వేయాలని ప్రజలు కోరగా సుమారు 15 లక్షల 60 వేలు రూపాయలతో రోడ్లు వెయ్యడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో ప్రజలు నన్ను కలిసినప్పుడు హర్షం వ్యక్తం చేస్తూ 'మా అందరి మద్దత్తు మీకే అనడం"చాలా సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ,ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ మండి సుధా, కోదండ రామయ్య, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, మున్నా, షబ్బీర్, బిఆర్సి కుమార్, నాగరాజ్, హైదర్,ప్రసాద్ రెడ్డి,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్,సింగల్ విండో చైర్మన్ రఘునాథ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కిరణ్,ఛాన్మకమల్,జెసిఎస్‌కన్వీనర్‌శ్యాంసుందర్,రవి,రమేష్‌రెడ్డి,శ్యామ్,రెడ్డప్ప,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి... "మేరా లైఫ్ మేరా స్వచ్ఛ నగర్"

- మునిసిపల్ కమీషనర్ బి. బాలాజీ నాయక్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం లో "మేరా లైఫ్ మేరా స్వచ్ఛ నగర్" కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి జూన్ 5 పర్యావరణ దినోత్సవ దినం వరకు నిర్వహించనట్లు మునిసిపల్ కమీషనర్ బి. బాలాజీ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కు ఒక్క ఆర్.ఆర్.ఆర్ (రెడ్యూస్ - రీయూజ్ - రీసైకిల్) కేంద్రం చొప్పున ప్రజలకు వీలుగా పోలీస్ క్వార్టర్స్ సచివాలయం, బాబు అగ్రహారం స్కూల్, జయరామారావు సచివాలయం, బాలాజీ నగర్ సచివాలయం నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ వద్ద ఉన్న పనికి రాణి పాత పుస్తకాలు, బట్టలు, చెప్పులు, ప్లాస్టిక్ వస్తువులు, డబ్బాలు తదితర వస్తువులను తమ సమీప కేంద్రాల్లో అందజేసినచో అవసరమున్న ఇతరులకు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఇతరులకు సహాయపడవలసినదిగా మునిసిపల్ కమీషనర్ బి. బాలాజీ నాయక్ కోరారు.

"తిరుపతి భూలక్ష్మి ప్రకృతి ఉత్పత్తిదారుల కంపెనీ" సభ్యుల సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : మండలం వేమూరు గ్రామము సమావేశ మందిరము నందు జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అవార్డు గ్రహీత, ఆదర్శ రైతు వెంకట రామరాజు రైల్వే కోడూరు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మొట్టమొదట ప్రకృతి వ్యవసాయదారులకు ప్రత్యేకమైన ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఏర్పాటు కావడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. దీని ద్వారా రైతులుకు అవసరమైన విత్తనము, ఎరువులు , శిక్షణ విజ్ఞాన యాత్రలు మరియు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించుకోవచ్చని తెలిపారు. పూర్వ అనుభవాలను గురించి తెలుపుతూ రైతులందరూ సభ్యులు కంపెనీ పటిష్టతకు తోడ్పడి ఉత్పత్తులు నేరుగా అమ్ముతూ దళారీ వ్యవస్థ లేకుండా మంచి గిట్టుబాటు ధరలు పొందవచ్చు అని సూచించారు . దీనిద్వారా కంపెనీ సభ్యులందరికీ అనేక సౌకర్యాలు కలిగి లబ్ధి కలుగుతుందని తెలిపారు. భూమాత ఆరోగ్యం కాపాడుకుంటూ ప్రకృతి విధానాల ద్వారానే వివిధ ఉత్పత్తులు పండించి చక్కటి ప్రణాళిక ద్వారా మార్కెటింగ్ సౌకర్యము కల్పించుకోవచ్చని వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండుటకు అవకాశం ఏర్పడుతుందని, భవిష్యత్తులో రైతులను ప్రోత్సహించడానికి అన్ని వర్గాల ప్రజలు ముందుకు వస్తారని సూచించారు. కావున ప్రకృతి వనరులు కేంద్రం ఏర్పాటు చేసుకొని సభ్యులకు అవసరమైన దేశి విత్తనాలు గో ఆధారిత ఉత్పత్తులు తయారు చేసుకుని వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలందరికీ ఆహార ఉత్పత్తులు అందించాలని సూచించారు. డాక్టర్ కె. గంగాధరం కార్యక్రమ ప్రోత్సాహకులు ప్రసంగిస్తూ కంపెనీ ఏర్పాటు ఉద్దేశాన్ని భవిష్యత్తు కార్యక్రమాన్ని విసిదీకరించారు. ప్రతినెల సమావేశము ద్వారా సభ్యుల కు అవసరమైన విత్తనాలు ఎరువులు మార్కెటింగ్ సౌకర్యాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. ఇంతవరకు 100 మంది రైతులు కంపెనీ నందు సభ్యత్వము పొందడం జరిగిందని తెలిపారు. మే నెల ఆఖరికి 350 మంది రైతులు కంపెనీలో సభ్యత్వం పొందుటకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమములో పాల్గొన్న మోహన్ రెడ్డి ప్రసంగిస్తూ సభ్యులు భూసార పరీక్షలు చేయించి అందుకు అనుగుణంగా పంటలు పండించుటకు ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. ప్రకృతి ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ ఎంతో ఉందని ఉత్పత్తులు కొనుగోలుకు కంపెనీ వద్దకే నేరుగా రావడం జరుగుతుందని ఇందుకు సర్టిఫికేషన్ కూడా పొంది మంచి గిట్టుబాటు ధరలు పొందవచ్చని తెలిపారు. తదుపరి సభ్యులతో ప్రకృతి వ్యవసాయ ప్రతిజ్ఞ చేయడం జరిగినది . కంపెనీలో సభ్యులైన రైతులందరికీ బాండ్లు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్లు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

గజరాజుపై వేణు గోపాలుడు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలోని వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరోవ రోజు గురువారం రాత్రి గజవాహనంపై, ఉదయం హనుమంత వాహనంపై స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాట ప్రదర్శనలు, భక్తజనుల గోవిందనామస్మరం, మంగళవాయిద్యాలు, వేద ఘోష నడుమ వాహన సేవలు అంగరంగ వైభవంగా సాగాయి. వేకువజామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి వైఖానస ఆగమ శాస్త్రోకంగా తోమా, అర్చన, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్ర నామార్చన, శాత్తుమొర, మొదటి గంట, బలి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు హనుమంతవాహనంపై కొలువుదీరి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి వేదపండితులు ఆలయంలో వేదమంత్రాలతో వసంతోత్సవం, ఆస్థానం. నిర్వహించి పసుపు, చందనం, వంటి సుగంధ ద్రవ్యాలను చల్లారు. ఆనంతరం స్వామివారర్లను మాడవీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించారు. అనంతరం ఆలయంలో శుద్ధి, తోమాల, రాత్రి గంట చేపట్టారు. అదే విధంగా సాయంత్రం 5.30 నుంచి 8.30 గంటల నడుమ పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పాలతో సుందరంగా అలంకరించి ఆలయ ఆవరణంలోని డిజంల్ మండపంలోకి పంచేసి వేద పండితులు : వేదమంత్రాల నడుమ ఊంజల్ సేవా కార్యక్రమం నిర్వహించారు. -అలరించిన సంగీత కచ్చేది... టీటీడీ ఆధ్వర్యంలో అన్నమాచార్య కళామందిర్ వారు నిర్వహించిన సంగీత కచ్చేరి. భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. స్వామివారికి వివిధ రకాలైన భక్తి గీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. స్వామివారికి వివిధ రకాలైన భక్తి గీతాలను ఆలపించి స్వామివారిని పర్వసింప చేశారు. 'రాత్రి 7గంటలకు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి గజవాహనంపై కొలువుదీర్చారు. అనంతరం గజవాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు ఇంటింట కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 9.45 గంటలకు టీటీడీ వేదపండితులు స్వామివారిని ఏకాంత సేవలో ప్రవశింప చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవొ నగరత్న, ఏఈవొ మోహన్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్, కంకణ భట్టచార్యులు గోపాలచారి, దశరథి, కిరణ్ భట్టచార్యులు,టిటిడి ఆలయ సిబ్బంది పలువురు భక్తులు పాల్గొన్నరు.బ్రహ్మోత్సవాల్లో నేడు బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ రోజు శుక్రవారం ఉదయం సూర్యపద వాహనం. కేంద్రప్రభ వాహనంపై విహరిస్తారని అభయాధికారి సురేష్ మార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రుకాగలరని తెలిపారు.

నేడు గడపగడపకు మంత్రి రాక

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలోని కోటగారం సచివాలయ పరిధిలో శుక్రవారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించునున్నట్లు ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు ఈ కార్యక్రమం డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కలెక్టర్ ఆమోదం

- జైభీమ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం హర్షం

విశాలాంధ్ర - చౌడేపల్లె : పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చిత్తూరు కలెక్టర్ ఆమోదం తెలిపారు.దీంతో జైభీమ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువారం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకై చిత్తూరు జిల్లా కలెక్టర్ కి స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేయడం జరిగిందన్నారు.దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ రోడ్డు బిల్డింగ్ ఇంజనీర్ వారికి స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించారన్నారు.పుంగనూరు ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ ఎ.చంద్రశేఖర్ మరియు చౌడేపల్లి మండల తాసిల్దార్ ఎస్.మాధవ రాజు ఆదేశాల మేరకు స్థలాన్ని పరిశీలించారు.చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్,చౌడేపల్లి శాఖ నూతన కార్యాలయం ముందర ఏర్పాటు చేయుటకు ఆర్ అండ్ బి వారు సూచించారు.ఈ విషయాన్ని చౌడేపల్లి వీఆర్వో నాగేంద్ర రెడ్డికి సూచించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్రా రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ రమేష్,దళిత నాయకులు కొరవతి శ్రీనివాసులు,ఎల్ఐసి లక్ష్మీనారాయణ, చింతమాకులపల్లి రెడ్డప్ప,శెట్టిపేట శంకర,బ్యాంకు రెడ్డప్ప,ఇతర దళిత నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం దాతలు కడియాల రాజన్న,కడియాల మురళి టీచర్,పాత్రికేయుడు గణ సంవత్సరంలోగా విగ్రహాన్ని ఇస్తామన్నారు.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన అధికారులకు,స్థానిక ప్రజాప్రతినిధులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటామన్నామని జైభీమ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు వెల్లడించారు.

స్వామి దర్శనం చేసుకుని వెళ్తూ...ఇద్దరు తమిళనాడు వాసులు మృతి

మరొకరికి గాయాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : స్వామి వారిని దర్శించుకుని కులసాగా కబుర్లు చెప్పుకుంటూ వెళ్తున్న ఆ దంపతులపై బ్రిక్స్ ట్రాక్టర్ మృత్యువు రూపంలో దూసుకువచ్చింది. వేగంగా జాతీయ రహదారిపై వచ్చిన ట్రాక్టర్ వేగంగా జాతీయ రహదారిపైకి రావడంతో కారు గుద్దుకుని తమిళనాడుకు చెందిన ఇద్దరు దంపతులు మృత్యుపాలు అయిన ఘటన గురువారం సాయంత్రం తిరుపతి రూరల్ మండలం పేరూరుకు సమీపంలో చోటుచేసుకుంది. ఎంఆర్‌పల్లి సీఐ సురేంద్రరెడ్డి తెలిపిన వివరాల మేరకు... తమిళనాడు వేలూరుకు చెందిన ప్రభాకరన్(55), భార్య మహేశ్వరి(50), కారు డ్రైవర్ గణేష్‌తో కలిసి రెండు రోజుల క్రితం కారులో శ్రీవారి దర్శనంకు వచ్చారు. గురువారం దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణం అయ్యారు. తిరుపతి నుంచి వేలూరు వెళ్తుండగా పేరూరుకు సమీపంలో బీసీబీ సిమెంట్ బ్రిక్స్‌కు చెందిన ట్రాక్టర్ లింక్ రోడ్డు నుంచి అకస్మాత్తుగా జాతీయరహదారిపైకి వచ్చింది. వేగంగా వస్తున్న కారు అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చిన ట్రాక్టర్‌ను బలంగా గుద్దుకుంది. ఈ ప్రమాదంలో ప్రభాకరన్, మహేశ్వరి అక్కడికి అక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ గణేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ట్రాక్టర్‌ను కారు బలంగా ఢీకొట్టడంతో మృతులు కారులోనే ఇరుక్కుపోయారు. వారిని బయటకు తీసేందుకు పోలీసులు, స్థానికులు తీవ్రంగా శ్రమించారు. గాయపడిన గణేష్‌ను చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాల మార్చురీకి చేర్చారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పరార్ అయ్యాడు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎంఆర్‌పల్లి సీఐ సురేంద్రరెడ్డి తెలిపారు.

ఏఆర్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర -చిత్తూరు: విధి నిర్వహణలో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన గురువారం చిత్తూరులో చోటుచేసుకుంది. ఐరాల మండలం బెస్త పల్లికి చెందిన పురుషోత్తం ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు చిత్తూరు పిసిఆర్ కళాశాల వద్ద విధి నిర్వహణలో ఉండగా ఆకస్మిక గుండెపోటు రావడంతో అక్కడికక్కడకే కుప్పకూలిపోవడంతో స్థానికులు అతని ప్రభుత్వా ఆసుపత్రి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

పూరి గుడిసెలోనే జీవనం

- రాత్రి అయితే విషపురుగులు

వర్షం వస్తే మోకాలు లోతు నీళ్లు - పక్క గృహాలు కోసం ఎదురు చూపులు

బాలాయపల్లి - విశాలాంధ్ర : వారు నిరక్షరాస్యులు. చెమటోడ్చడం వారి నైజం. చేపల వేటకు వేళ్ళడం, రైతులకు పనులకు వెళ్ళడం వారి వృత్తి. మట్టి పనుల్లో అందెవేసిన చేతులు అవి. సుమారు 50 ఏళ్ల నుంచి మూడు తరాల వారికి అక్కడే స్థిర నివాసం. పూరి గుడిసెలు వారి ఆస్తి.ఇది బాలాయపల్లి మండలం వెంగ మాంబపురం పంచాయతీ అక్కంపేట గ్రామ కాలువ పక్కన నివాసం ఉంటున్న గిరిజనులు పరిస్థితి. చిన్నపాటి వర్షం వస్తే గుడిసెల్లోకి నీళ్ళు రావడంతో పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తలదాచుకో వాల్సిన పరిస్థితి.9 కుటుంబాల గిరిజనులు ఈగ్రామంలో మూడు తరాలు గా నివాసం ఉంటున్నారు .పక్కగృహాలు మం జూరు చేయాలని 2011 నుంచి అధికారులు చుట్టూ తిరుగుతూన్న పట్టించుకో కుండా కాలం వేళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గుడిసేల కు పట్టలు కప్పుకొని జీవనం సాగిస్తూ నానా అవస్థ లు పడుతున్నారు.దక్కని ప్రభుత్వ ఫలాలు :ప్రభుత్వ సంక్షేమ పథకాలు వీరికి దక్కటంలేదు. పక్కా గృహాలు వీరికి మంజూరు కాలేదు.ఎటు వంటి వైద్య సేవలు అందడం లేదు.పంచాయితి శాఖ అధికారులు పట్టించు కోవడం లేదు .సచివాలయం సిబ్బంది దృష్టికి తమ సమస్యలను తీసుకొని వెళ్లితే ఎటకారంగా నవ్వడం,బేదిరించడం,హేళనగా ప్రవర్తిస్తున్నారని గిరిజనులు కన్నీరు పెట్టుకున్నారు.మానసిక వికలాంగుడికి 90 శాతం ఉంది అయితే అతను రూ 3 వేలు పించను ఇవ్వడం దారుణం.ఇలా గ్రామంలో గిరిజనులు ఆరోగ్య సమస్యలు అధికంగా ఉన్నాయి.గిరిజన సంక్షేమ పథకాలు ఎక్కడా ! :తరాలు మారినా యుగాలు మారిన తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం అక్కంపేట గిరిజన బ్రతుకులు మారడం లేదు.గిరిజన సంక్షేమ పథకాలు వారికి అర్హత లేదా...?. గిరిజనులు సంక్షేమ పథకాలు పేపర్లలలో ప్రకటనలు చేసుకోవడానికేనా...!. అండగా ఉంటున్నామని చెబుతున్న గిరిజన సంక్షేమ అధికారులు ఎక్కడా..మూడు తరాలుగా తిరుగుతున్నాం :-ఎటువంటి జీవనాధారం లేదు.కూలీ పనులకు వేళ్ళందే పూట గడవదు.అయ్యా వ్యవసాయ భూమి కోసం మూడు తరగతులుగా రెవిన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్నాం ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తాతల కాలం నుంచి ఇక్కడే జీవిస్తున్నాం. సాగు భూమి కోసం కాళ్లరిగేలా తిరిగాం. అయినా అధికారులు కని కరించలేదు. పూరి గుడిసెలులో ఉంటూ, రైతులకు కూలీ పనులకు వేళ్ళుతూ జీవనం సాగిస్తున్నా మని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. పూరి గుడిసె మాకు దిక్కు :-చంద్ర. రాజేశ్వరి అక్కడ పేట గిరిజనకాలని..అయ్యా నేను వికలాంగు రాలును గత 20 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు ఆడపిల్లలు, పూరి గుడిసెలో కాపురం ఉంటున్నాం .చిన్నపాటి వర్షం వస్తే ఆడ పిల్లను తీసుకోని పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలోకి వెళ్ళి ఉండాల్సి వస్తుంది.పక్కా ఇళ్ల కోసం ప్రదక్షిణలు....నల్లగోండ్ల. విజేత అక్కంపేట గిరిజనకాలని :-పక్కా ఇళ్ల కోసం గత 15 ఏళ్ళు నుండి ప్రదక్షిణ లు చేస్తున్న అధికారి మాగోడు పట్టించు కోవడం లేదు.పూరి గుడిసెల్లో ఉంటున్నాం పక్కా గృహాలు ఇవ్వాలని అధికారులకు అర్జీ పెట్టుకున్న సంబందితాధికారు పట్టించుకోవడం లేదు.ఇకనైన అధికారులు స్పందించి ఇళ్ళు మంజూరు చేయాలివసతులు కరువు...శ్రీరాం. వాణి అక్కంపేట :మాకు కనీస మౌలిక వసతులు లేవు. విధిలు లేవు, విధిలైట్లు వేలిగగడం లేదు. రాత్రిపూట ముళ్ళు పేదల నుంచి విషపాములు వస్తున్నాయి. చినుకు పడితే బురద పడలేక అవస్థలు పడుతున్నాం.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

నేడు చిత్తూరులో వాలంటీర్లకు వందనం జిల్లా కార్యక్రమం:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో శుక్రవారం న వాలంటీర్లకు వందనం కార్యక్రమంను చిత్తూరు నాగయ్య కళా క్షేత్రం లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా మూడో ఏడాది వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం ను ప్రభుత్వం చేపడుతోందన్నారు. ప్రభుత్వానికి ప్రజల కు మధ్య పనిచేస్తున్న వాలంటీర్ల ను సత్కరించి నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. వాలంటీర్లకు వందనం పేరుతో జిల్లా స్థాయిలో కార్యక్రమానికి పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించే కార్యక్రమానికి డిప్యూటీ సీఎం కె.నారాయణ స్వామి,జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర స్త్రీ, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖ మంత్రిఉష శ్రీ చరణ్,రాష్ట్ర అటవీ విద్యుత్ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్.కె.రోజా, రాజంపేట,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి,ఎన్.రెడ్డప్ప,జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులు, తదితర ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా వాలంటర్లు సేవామిత్రకు 8195, సేవారత్న కు 182, సేవావజ్ర కు 31 మొత్తం 8408 మంది సత్కారాలకు ఎంపికైనట్లు తెలిపారు.

లయన్స్ క్లబ్ జిల్లా క్రీడా విభాగం అధ్యక్షులుగా మహమ్మద్ అలీ

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- అంతర్జాతీయ లయన్స్ సంస్థ జిల్లా317 ఈ క్రీడా విభాగం అధ్యక్షులుగా కల్లూరు లయన్స్ క్లబ్ కు చెందిన లయన్ మహమ్మద్ ఆలీని నియమించినట్లు జిల్లా గవర్నర్ లయన్ రామరాజ ఆర్స్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 8 సంవత్సరాలుగా జిల్లా క్రీడా విభాగం అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ,ఉత్తమ ప్రతిభను కనబరచి పలు అవార్డులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తనను ఈ పదవులు నియమించిన గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని హెచ్ఎం చంద్రకళ అన్నారు. పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ పాళెం, తుడుంము వారి పల్లె, వడ్డి పల్లె లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ,ఉత్తమ విద్యా బోధన ఉన్నద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతు న్నదని హెచ్ఎం విద్యార్థులు తల్లిదండ్రు లకు వివరించారు. పలువురు విద్యార్థుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సారిక ,విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

అభివృద్ధి ని చూసి ఓర్వలేకనే మంత్రి పెద్దిరెడ్డి పై విమర్శలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లాకు, నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. కల్లూరు లో గురువారం వారు మాట్లాడుతూ మంత్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు సమస్యలు పరిష్కరిస్తున్నారని టిడిపి నాయకులు లేనిపోని విమర్శలు చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.ఎస్ రెడ్డి ప్రకాష్ , కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు ముప్వల నరసింహులు శెట్టి, సర్పంచులు ఎస్ ఏ షూకూర్, నటరాజ, నాయకులు షౌకత్, దామోదర్ ,కోదండయ్య, మునస్వామి, ముప్వల చంద్రశేఖర్, నాగరాజు,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

మేకలచిన్నేపల్లి గ్రామంలో ఎన్రోల్మెంట్

విశాలాంధ్ర - చౌడేపల్లి : వేసవి సెలవుల్లో ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశానుసారం మేకలచి న్నేపల్లి ఉన్నత పాఠశాల సమీపంలోని చుక్కావారిపల్లి, వందిళ్ళపల్లి, తొప్పిరెడ్డిపల్లి ,ముదిరెడ్డిపల్లి, అజ్జపల్లి,కొత్తపల్లి,తోటకూరపల్లి మేకల చిన్నేపల్లి గ్రామాల్లో ఐదో తరగతి ఉత్తీర్ణులై ఆరో తరగతిలో ప్రవేశ నిమిత్తం విద్యార్థులు ఇళ్ల వద్దకు వెళ్లి పాఠశాలలో ఉపాధ్యాయుల సామ ర్థ్యాలు ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో 100% ఫలితాలు నాణ్యమైన జగనన్న మధ్యాహ్న భోజ నం, జెవికె కిట్స్, అమ్మ ఒడి, సమ దుస్తులు, బూట్లు , నాణ్యమైన నోట్బుక్స్ , వర్క్ బుక్స్ , ఆహ్లాద కరమైన నాడు నేడు భవనములు , విద్యార్థులకు ప్రత్యేక తరగతులు మొదలుగు విషయాలు తెలియజేస్తూ సెలవుల్లో తమకిచ్చిన ఇంటి పనిని విద్యార్థులు కచ్చితంగా చేయాలని వాట్సాప్ లో ప్రదర్శించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లిక గ తెలియజేయడమైనది. ప్రతి ఒక్కరికి పాంప్లెట్స్ పాఠశాల ఉపాధ్యాయులు దామోదరం, కూరిమి శ్రీనివాసులు , శివరాత్రి వీరభద్రయ్య , చంద్రశేఖర్ ,లింగయ్య ,గోవిందు ,మృదుల అందించడమైనది.

జనసేన ఆధ్వర్యంలో పాదయాత్ర

కార్వేటి నగరం నుండి ప్రారంభం: ఇంచార్జ్ పొన్న యుగంధర్

విశాలాంధ్ర - కార్వేటినగరం : జనసేన పార్టీ ఆధ్వర్యంలో జీడీ నెల్లూరు ఇన్చార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ ఆధ్వర్యంలో గురువారం కార్వేటి నగరం నుండి పాదయాత్ర ప్రారంభించారు. పాద యాత్రకు ముందు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కొన్న యుగంధర్ మాట్లాడుతూ మొదటి రోజు కార్వేటినగరం నుండి పచ్చికాపలం వరకు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే రెండవ రోజు పచ్చకాపలం నుండి వెదురుకుప్పం వరకు, మూడవరోజు వెదురు కుప్పం నుండి మొరవ వరకు నాలుగవ రోజు మరో నుండి కొత్తపల్లి మెట్ట వరకునిర్వహించడం జరుగుతుందన్నారు. కార్వేటి నగరం నుండి పచ్చకాపురం వరకు రోడ్డు వెడల్పు చేపట్టాలని, అదేవిధంగా వెదురుకుప్పం నుండి వయా దేవళంపేట మీదుగా కొత్తపల్లి మెట్ట వరకు రోడ్డు వెడల్పు చేపట్టాలని డిమాండ్ చేశారు. 20 24 లో తిరిగే ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం తధ్యమని జోస్యం చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జనసైనికులు వైసీపీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్వేటినగరం మండలం వెదురు తి కుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో జన సైనికులు శోభన్ బాబు రాఘవ, పురుషోత్తం, లతీష్, బాలాజీ, కేర్ శేఖర్, జ్యోతి శ్రీ, చంద్ర, జన సైనికులు పాల్గొన్నారు.

"హాకింగ్స్ ఇంటర్నేషనల్ " ద్వారా నాణ్యమైన విద్య అందించడమే మాలక్ష్యం

- చైర్మెన్ హఫీజ్



విశాలాంధ్ర - కుప్పం: నియోజక వర్గంలో మొట్టమొదట సారిగా ఇంటర్నేషనల్ స్కూల్ కు సి.బి.ఎస్.ఈ అఫిలియేషన్ రావడం ఆనంద దాయకం అని హాకింగ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ హఫీజ్ అన్నారు. నియోజక వర్గంలోని బడుగు బలహీన వర్గాలకు సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించామని , ఎల్.కే.జి నుండి 12 వ స్టాండర్డ్ వరకు సి.బి.ఎస్.ఈ పర్మిషన్ సైతం నియోజక వర్గం లోనే మొదటగా మా హాకింగ్స్ ఇంటర్నేషనల్ కు రావడం ఆనంద దాయకం అని అన్నారు. విద్యార్థులకు అవసరం అయిన అన్నిరకాల వసతులు ఆహ్లాదకరం అయిన అద్భుతమయిన వాతావరణం లో అందుబాటులోకి తీసుకొచ్చాం అన్నారు. నియోజకవర్గ విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా ఏ.పీ.యు. డబ్ల్యు.జే కుప్పం ప్రెస్ క్లబ్ సభ్యులయిన వర్కింగ్ జర్నలిస్ట్ ల వారి పిల్లలకు హాకింగ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో చదువుకొనే వారికి రాయితీ ఇవ్వాలని కోరగా చైర్మన్ హఫీజ్ సానుకూలంగా స్పందిస్తూ 50 శాతం ఫీజును రాయితీగా జర్నలిస్ట్ ల వారి పిల్లలకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఏ.పీ.యు. డబ్ల్యు.జే ప్రెస్ క్లబ్ సభ్యులు చైర్మన్ హఫీజ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

వంతెన పైనుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: నిర్మాణంలో ఉన్న వంతెన పైనుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఓటు వంక గ్రామంలో గురువారం చోటుచేసుకుంది .పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నల్లం గాడు గ్రామానికి చెందిన ప్రసాద్ బాబు (55)తన అత్తగారి ఊరైన ఓటు వంకకు బుధవారం రాత్రి వచ్చాడు. ఇతనికి కాస్త మతిస్థిమితం తక్కువ అని ఈ నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న వంతెన పై వరకు నడుచుకుని వెళుతుండగా కాలుజారి అందులో పడిపోయాడు తలకు బలమైన గాయం కావడంతో ప్రసాద్ బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాలెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు . పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారాంతపు లక్ష్యాలను పూర్తిచేయండి: కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న గృహాలలో స్టేజ్ కన్వర్షన్ కచ్చితంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారంసాయంత్రం జిల్లాసచివాలయంలోని సమావేశపు మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణశాఖ పురోగతిపై ఎంపీడీఓలు, హౌసింగ్ డిఈ, ఎ ఈ లతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇల్లు కార్యక్రమంపురోగతిలో జిల్లా మెరుగైన స్థానం లోకలదనన్నారు.సామూహిక గృహప్రవేశాల నాటికి జిల్లాకుకేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. దీనితోపాటు బిబిఎల్ నుండి బిఎల్కు, బి ఎల్ నుండి ఆర్ ఎల్ కు ఇలా స్టేజ్ కన్వర్షన్ కచ్చి తంగాజరగాలన్నారుగృహాల పురోగతికి సంబంధించి ప్రతి మండలానికి నిర్దేశిం చిన లక్ష్యాలను పూర్తిచేసే దిశగా ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవ డంతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారి పరిధిలో వారి లక్ష్యాన్ని పూర్తి చేసేలా పర్యవేక్షించాల న్నారు. ఈ సమీక్షలో కలెక్టర్తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ పద్మనా భం,వర్చువల్ విధానంలో ఎంపీడీఓలు హౌసింగ్ డి ఈ,ఏఈ లు పాల్గొన్నారు.

ఎంపీటీసీ మురగయ్యకు మాతృవియోగం

-ఎంపీటీసీని పరామర్శించి ఓదార్చిన ఉప ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని గోపిశెట్టిపల్లి ఎంపీటీసీ సభ్యుడు మురగయ్య తల్లి ఎం. అంకమ్మ (80) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. సమాచారమందుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి గ్రామానికి వెళ్లి అంకమమ్మ మృత దేహంపై పూల మాల వేసి నివాళ్లు ఆర్పించారు. అనంతరం ఎంపీటీసీ సభుయడయ మురగయ్యను ఓదార్చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి అంకమ్మ కుటుంబం పని చేసిందని, అందుకే ఆయన కుమారుడు మురగయ్య ఎంపీటీసీగా ఎంపిక కావడం జరిగిందన్నారు. అనంతరం మురగయ్యకు నేనున్నాని మంత్రి భరోసా కల్పించారు. అదే విధంగా ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ. ఉప సర్పంచ్. శేషాద్రి. మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, జేజేలు రెడ్డి అంకమ్మ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

అభివృద్ధిని అడ్డుకోవడమే టిడిపి లక్ష్యం

- ప్రాజెక్టులపై దుష్ప్రచారం చేస్తున్నారు!

అభివృద్ధి చేయలేని వారు మా పై ఆరోపణలా! జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి ఆరోపణ!

విశాలాంధ్ర - పుంగనూరు: -జిల్లా అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే అభివృద్ధిని అడ్డుకునే తెలుగుదేశం పార్టీ నాయకులు మ నాయకుల పై అసత్య ఆరోపణ చేస్తున్నారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి పేర్కొ న్నారు ఆయన పార్టీ ముఖ్య నేతలతో కలిసి గురువారం రోజున మున్సిపల్ కార్యాలయం నందు విలేకరుల సమావే శం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నల్లారి కుటుం బానికి చెందిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం రోజున రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై పలు అసత్య ఆరోపణలు చేయడం జరిగిందని ప్రజలను మభ్యపెట్టే విధంగా ఇష్టానుసారంగా మా కుటుంబం పై దుష్ప్రచారం చేసే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదన్నారు వారి కుటుంబానికి చెందిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఈ యొక్క అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇష్టానుసారంగా విచ్చలవిడిగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదించుకోవడం జరిగిందన్నారు ఆయన పైన అనేక క్రిమినల్ కేసులు కూడా నమోదు కావడం జరిగిందన్నారు అలాంటివారు మాపైన ఆరోపణ చేయడం సిగ్గుమాలిన చర్యగా భావించాలన్నారు అభివృద్ధి లక్ష్యంగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతుల కు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందించడం కోసం రెండు రిజర్వాయర్లను ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అనుమతులు పొంది రాష్ట్రంలో నిర్వహించిన టెండర్లలో తక్కువ రేటుకు పనులు చేయడానికి పి ఎల్ ఆర్ సంస్థ ముందుకు వచ్చి ప్రాజెక్టులు నిర్మాణం చేస్తుంటే ప్రాజెక్టులపై తప్పుడు ఆరోపణలతో అక్రమ కేసులు వేసి ప్రాజెక్టులు ఆపే దిశగా ప్రతిపక్ష పార్టీ నాయకులు పనిచేస్తున్నారని తెలియజేశారు నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై తెలుగు దేశం పార్టీ నాయకులు చర్చకు సిద్ధమా అంటూ విమర్శలు చేయడం జరిగింది అంతేగాక కొంతమంది ప్రజల్లో తిరగలేక గన్ మాన్ లను ఏర్పాటు చేసుకుని ఇష్టా నుసారంగా మాట్లాడడం విచ్చలవిడిగా మా కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా ఆరోపణలు చేస్తుండడం జరుగుతు ందన్నారు ఎన్నో మార్లు మా కార్యకర్తలను సమయమనం పాటించాలని సూచించడం జరిగిందన్నారు ఇకమీదట ఆరోపణలు చేసే నాయకులు తమ గన్మెన్లను వదిలి ప్రజా క్షేత్రంలోకి వస్తే మేమేంటో చూపిస్తామని తెలియజేశారు అభివృద్ధిపై దుష్ప్రచారం చేస్తున్న నాయకులను ప్రజలు నిలదీయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష ముడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా రంగస్వామి



విశాలాంధ్ర - సోమల : సోమల యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా రంగస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న మేనేజర్ దుర్గాప్రసాద్ గారు నెల్లూరుకు బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. వ్యవసాయ పాస్ పుస్తకాలపై బంగారు ఆభరణాలపై 25 లక్షలు వరకు రుణం తీసుకున్న వారికి ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా రుణాలు ఇవ్వడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నూతన మేనేజర్ సూచించారు.

అశ్వం అవార్డును వరించినా ఎస్అంజప్ప



విశాలాంధ్ర - పెద్దపంజాణి : నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ మరియు వే ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్తు లో పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా సామాజిక సేవలో పాల్గొని సేవలందిస్తున్నవారిని గుర్తించి అశ్వం అవార్డుల ప్రదానోత్సవం జరిగాయి ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు గౌతమ్ రాజు గాయకుడు గజల్ శ్రీనివాస్ మరియు వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య ఎన్ సి ఆర్ సి వ్యవస్థాపకులు నాగేశ్వర రావు గార్ల చేతులు మీదుగా చిత్తూరు జిల్లా పెద్దపంజాన్ని మండలానికి చెందిన అంజప్ప కి అశ్వం అవార్డును ప్రధానం చేసారు ఈ సందర్భంగా అంజప్ప మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పేద ప్రజలకు విద్యార్థులకు మరియు సామాజిక సేవలు చేస్తుంటాను నన్ను గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు చాల ఆనందంగా ఉంది అని తెలియజేసారు. ఈ సందర్భం గా అంజప్ప గారిని లైఫ్ సొసైటీ వ్యవస్థాపకులు వినయ్ కుమార్ ఎన్ సి ఆర్ సి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆనందరావు ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి శ్రావణి తిరుపతి జిల్లా కార్యదర్శి ఏ అశోక్ కుమార్ తదితరులు అభినందించారు.

జి డి నెల్లూరు టిడిపి టిక్కెట్టుపై అపోహలు వద్దు !

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జిడి నెల్లూరు నియోజక వర్గం టిడిపి టిక్కెట్టుపై సోషియల్ మీడియా, కొన్ని పత్రికల్లో వచ్చే వార్తలు కేవలం ఊహాగానాలు తప్ప అందులో వాస్తవాలు లేవని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ.. కొంత మంది అత్యుత్సాహంతో అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్టు కథనాలు సృష్టిస్తున్నారని చెప్పారు. టిడిపి విలువలు, క్రమశిక్షణ కల పార్టీ అన్నారు. డబ్బు ఇచ్చిన వారికి టిక్కెట్టు ఇచ్చే సంస్కృతి టిడిపికి లేదని చెప్పారు. విస్వశనీయత, పనితనం, సేవా గుణం, ప్రజల్లో పలుకుబడి, పోరాట పటిమ లాంటి అంశాల ఆధారంగా అధిష్టానం అభ్యర్థులను ఎంపిక చేస్తుందని చెప్పారు. చంద్రబాబునాయుడు నిజాయితీకి, నిష్పక్షపాతానికి మారుపేరన్నారు.1983 ఎన్నికల్లో తొలి సారిగా పేదలు, బలహీన వర్గాలకు చెందిన వారికి టిక్కెట్లు ఇచ్చి గెలిపించిన చరిత్ర టిడిపిదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సమర్థుడైన వ్యక్తికే చంద్రబాబు జి డి నెల్లూరు టిక్కెట్టు ఇస్తారని చెప్పారు. టిక్కెట్టు ఎవరికి ఇచ్చినా అందరూ కలసి అతని గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. టిక్కెట్టు ఆశించే వారు చంద్రబాబును కలిసి అభ్యర్థించడం సహజమని, అంత మాత్రాన కలసిన ప్రతి వారికి టిక్కెట్టు రాదని చెప్పారు. అభ్యర్థుల ఎంపిక ఒక పద్ధతి ప్రకారం జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు అన్ని విషయాలు విశ్లేషించి తగిన అభ్యర్థిని ఎంపిక చేస్తారని చెప్పారు. తాను ఎవరికి మద్దతు తెలపలేదని, టిక్కెట్టు ఎవరికి ఇస్తే వారి గెలుపుకు కృషి చేస్తానని సుధాకర్ రెడ్డి చెప్పారు.

పెద్దిరెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

- టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర - పుంగనూరు : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యావరణ నియమాలు ఉల్లంఘించి మూడు రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టిన డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పుంగనూరు పరిశీలకుడు డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పుంగనూరు నియోజక వర్గంలోని అవులపల్లి, నేతిగుంట పల్లి, తంబళ్ల పల్లె నియోజకవర్గంలోని ముదినేడులో చేపట్టిన రిజర్వాయర్ల పనుల్లో పర్యావరణ ఉల్లంఘనకు గాను సుప్రీం కోర్టు బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి 25 కోట్ల రూపాయలు జరిమానా విధించిందని చెప్పారు. ఈ సొమ్మును ఎనిమిది వారాల్లో కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబి) జమ చేయాలని ఆదేశించినదని తెలిపారు. ఈ మూడు రిజర్వాయర్ల పనుల్లో అతిక్రమణలు, పర్యావరణ ఉల్లంఘనలపై గుత్తా గుణశేఖర్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) చెన్నై బెంచిని ఆశ్రయించారని చెప్పారు. పిటిషన్ విచారించిన ఎన్జీటీ రాష్ట్ర జలవనరుల శాఖకు 100 కోట్ల జరిమానా విధించడంతో పాటు పనులు నిలిపివేయాలని ఈ నెల 11వ ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిందని, బుధవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు జరిమానాను 25 కోట్లకు సవరించిందని తెలిపారు. అయితే పనుల నిలిపివేతపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. ఈ నేపథ్యంలో తన స్వార్థం కోసం ప్రభుత్వాన్ని, అధికారులను పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తప్పుదారి పట్టించారని స్పష్టం అవుతున్నదని పేర్కొన్నారు. 3.5 టిఎంసిల సామర్థ్యం ఉన్న ఆవులపల్లి ప్రాజెక్టుకు 2.5 టిఎంసిలకే అనుమతులు తీసుకున్నారని తెలిపారు. అటవీ శాఖ, కేంద్ర జల సంఘం, భూకంపం ప్రమాదాలను నిర్దేశించే సంస్థ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దిరెడ్డి తన స్వలాభం, కమీషన్ల కోసం అడ్డదారుల్లో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేలా అధికారులపై వత్తిడి తెచ్చారని ఆరోపించారు. ఇలాంటి అవకతవకలు జరుగుతున్నా సీఎం జగన్ పట్టించుకోక పోవడం దురదృష్టకరం అన్నారు. దీనిపై శాఖల శాఖల మంత్రి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి వివరణ ఇవ్వాలని సుధాకర్ రెడ్డి కోరారు.

బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండల స్థాయిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు జై భీమ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి స్పందన గ్రీవెన్స్ నందు దరఖాస్తు చేయడం జరిగింది. కలెక్టర్ రోడ్డు బిల్డింగ్ ఇంజనీర్ వారికి స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించారు. పుంగనూరు ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ ఏ చంద్రశేఖర్ మరియు చౌడేపల్లి మండల తాసిల్దార్ ఎస్ మాధవ రాజు ఆదేశాల మేరకు స్థలాన్ని పరిశీలించారు. చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, చౌడేపల్లి శాఖ నూతన కార్యాలయం ముందర ఏర్పాటు చేయుటకు ఆర్ అండ్ బి వాళ్ళు సూచించారు ఈ విషయాన్ని చౌడేపల్లి వీఆర్వో నాగేంద్ర రెడ్డి గారికి సూచించారు ఈ కార్యక్రమానికి సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ రమేష్ దళిత లీడర్స్ కొరవతి శ్రీనివాసులు ఎల్ఐసి లక్ష్మీనారాయణ చింతమాకులపల్లి రెడ్డప్ప సెట్టి పేట శంకర బ్యాంకు రెడ్డప్ప దళిత లీడర్స్ పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహం దాతలు కడియాల రాజన్న కడియాల మురళి టీచర్ విలేకరి గణన మీరు గత సంవత్సరం గా ఇస్తామని ఆమె చెప్పారు స్థలము కోసం చిత్తూరు కలెక్టర్ వారిని స్పందన గ్రీవెన్స్ లో కోరడమైనది.

ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - నగరి : సంవత్సరానికి 100 రోజుల పనిదినాలను 200 రోజులకు పెంచాలి.. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐవైఎఫ్ నగరి నియోజకవర్గ కార్యదర్శి విజయ్ కుమార్ డిమాండ్.నింద్ర మే:17 కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో పేదలకు వరంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందని, ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య విమర్శించారుగురువారం నింద్ర మండలం లోని అగరం పేట , ఓరూరు పేట గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలు వద్దకు వెళ్లి వారి ఎదురుగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పని చేస్తున్న ప్రాంతాలలో నీటి సౌకర్యం, గునపం ,మరియు రోజు కు గతంలో యిచే విధంగా డబ్బులు యివాలని,మెడికల్ కిట్ ,నీడకు టెంటు లు వేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులు చట్టాల కోసం పోరాట ఫలితంగా 2005లో వచ్చిందన్నారు. కేంద్ర బడ్జెట్లో జనాభా ప్రకారం గత బడ్జెట్ రెండు లక్షల 50 వేలు కోట్లు ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించారు,కానీ కేంద్ర ప్రభుత్వం 2023లో 65000 వేలకోట్లు కేటాయించింది. కార్మికులు జీవన విధానాన్ని చిన్నాభిన్నం చేసి పౌరులు జీవించి హక్కు, తీసివేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేదలకు బారాలు వేస్తూ బడా పెట్టుబడిదారులకు రుణాల మాఫీ రద్దు చేస్తూ వారి ఉన్నత అభివృద్ధికి వేలకోట్లు రుణాలు ఇస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా ఎదిరించి చట్టాన్ని కాపాడుకోవడానికి పోరాటాలు ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యలపైన అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య నియోజకవర్గం విజయకుమార్ నింద్ర ఏఐటీయూసీ నాయకులు సుధాకర్ గిరి ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు

పేకాటస్థావరం పై పోలీసు దాడులు..

విశాలాంధ్ర- వెదురుకుప్పం: మండలంలో పేకాట స్థావరాలపై వెదురుకుప్పం పోలీసులు దాడులు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ గురువారం చెప్పారు.వివరాలలో కేళితే మండలంలోని బ్రాహ్మణ పల్లి అటవీప్రాంతంలో పేకాట నిర్వహణ జరుగుతోందని వచ్చిన సమాచారంతో స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు చెప్పారు.ఈ క్రమంలో లక్షా 13వేలు రూపాయిలు డబ్బులు,4 బైక్ లు,స్వాదీనం చేసుకుని ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకొన్నట్లు చెప్పారు.వీరిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు.మండలంలో ఇలాంటి చట్టవ్యతిరేకమైన వాటికి పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు.ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పంలో గాలివాన బీభత్సం

విశాలాంధ్ర - కుప్పం : భారీ ఈదురు గాలులకు కుప్పం లో ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్డు కూలిపోయింది. షెడ్డు వద్ద జన సంచారం లేకపో వడంతో ఆలయ పాలకమండలి సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షం ఆగిన వెంటనే ఆలయ చైర్మన్ మంజునాథ్ సహకారం తో కూలిపోయిన షెడ్డును తొలగించెలా చర్యలు చేపట్టారు. వెండగంపల్లి గ్రామంలో గాలివానకు ఓ ఇంటి పై కప్పు ఎగిరిపోయింది. అక్కడక్కడా విద్యుత్ తీగలు పై చెట్లు పడిపోవడం తో పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వెంటనే రేస్కో చైర్మెన్ సెందిల్ కుమార్ రెస్కో సిబ్బంది ని పంపి సరి చేయించారు. నియోజక వర్గం లో పలు చోట్ల వడగండ్ల వర్షం కురవడంతో పలు వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. ఏది ఏమైనప్పటికీ రెండు రోజులుగా బానుడి భగభగలతో అలాడుతున్న జనానికి వర్షం కురియడంతో ఒక్కసారిగా వాతావరణంచల్లబడటంతో నియోజక వర్గప్రజలకు కాస్త ఉపశమనం లభించింది అని చెప్పుకోవచ్చు.

ముగ్గురు సెల్ఫోన్ దొంగలు అరెస్ట్

20 లక్షలు విలువ చేసే108 సెల్ ఫోన్లు స్వాధీనం

పలమనేరు - విశాలాంధ్ర : ముగ్గురు సెల్ఫోన్ దొంగలను పట్టుకుని అరెస్టు చేసిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది.చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా... పలమనేరు పట్టణంలోని జెండా మతం కు చెందిన సూరిబాబు వయసు (29) పలమనేరు టౌను పాతపేట లక్ష్మీ నగర్ కాలనీ కి చెందిన యశ్వంత్ సాయి వయసు(20) పలమనేరు టౌను లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన యూసఫ్ వయసు(19) ఈ నెల14వ తేదీ రాత్రి గంగమ్మ గుడి వద్ద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సెల్ ఫోన్లు దొంగలించుకుపోయారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు ఎస్సై సుబ్బారెడ్డి క్రైమ్ పార్టీ సిబ్బంది తో రెండు టీములుగా ఏర్పడినారు.అత్యాధునిక పరిజ్ఞానంతో పాతపేట జెండా మతం చెందిన సూరిబాబు ఇంట్లో తనిఖీ చేయగా ఇందులో 108 సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పై తెలిపిన ముగ్గురు యువకులు ఒక టీంగా ఏర్పడి రాత్రిపూట బయట నిద్రిస్తున్న వారి వద్ద నుండి సెల్ ఫోన్లు దొంగలించేవారు. వీరు పలమనేరు టౌన్ బంగారు పాల్యం,సోమల,చౌడేపల్లి,బైరెడ్డిపల్లి,పుత్తూరు, తిరుపతి,నెల్లూరు,కడప,రైల్వే కోడూరు, రాజంపేట,రాయచోటి, పీలేరు, మరియు తమిళనాడు రాష్ట్రంలోని క్రిష్ణగిరి, ధర్మపురి ,కంచి, చెన్నై, తదితర ప్రాంతాల్లో దొంగలించామని తెలిపారు.ఈ సెల్ ఫోన్ల విలువ సుమారు 20 లక్షలు ఉంటుందనిపోలీసులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు.ఇందులో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ ఏఎస్ఐ దేవరాజులు రెడ్డి, ఏఎస్ఐ

శ్రీనివాసులు,హెచ్ సిరవికుమార్,పి సి ఎస్ వేణుగోపాల్,అల్లావుద్దీన్,ప్రకాష్ నాయుడు, అశోక్,బాలాజీ, శశిధర్,లకు రివార్డు కొరకు చిత్తూరు జిల్లా ఎస్పీ కిసిఫారసు చేయడమైనదని తెలిపారు.

ఏబిజిఈఏ కార్యదర్శికి అభినందనలు

విశాలాంధ్ర - పెళ్ళకూరు : మండలంలో పాలచూరు వీఆర్వోగా పనిచేస్తున్న భూధనం. రమేష్ ను, ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల తాలూ కా స్థాయి,అఖిలభారత గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీగా నియమించినందుకు పెళ్ళకూర్ తాసిల్దార్ రామయ్య, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వోల జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట రమణ , కార్యదర్శిమురళీకృష్ణపెళ్లకూరు మండల విఆర్ఓల అసోసియేషన్ ప్రెసిడెంట్ రవిచంద్ర అతనికి అభినందనలు తెలిపినారు. ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని వీఆర్వో, వీఆర్ఏ అందరూ అతనికి తెలియజేశారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

తహసీల్దార్ కు సిపిఎం వినతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండల పరిధిలోని పద్మా వతి పురం, తిరుచానూరు చెరువుల భూములను ఆక్రమిస్తున్న వారిపై చర్య లు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ భారత కమ్యూ నిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఆధ్వర్యంలో గురువారం తిరుపతి రూరల్ తహసిల్దార్ టివి సుబ్రహ్మణ్యంకి వినతి పత్రం సమర్పించారు.ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. జయ చంద్ర, తిరుపతి రూరల్ సిపిఎం నాయకులు కే. సుమన్,శేఖర్, శేషాద్రి, సూర్యలు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మావతి పురం పంచాయ తీలో సర్వే నెంబర్ 234లో కొన్ని సంవత్సరాలుగా రజకులు దోబీ ఘాటు ఉపయోగించుకొని జీవనం సాగిస్తున్నారు.అక్కడే బట్టలు ఉతికి ఆరేయడం అనేది జరుగుతున్నదని.. కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది అధికార పార్టీకి సంబంధించిన నాయకులు ఆ భూమిపైన కన్ను వేసి ఆక్రమించు కున్నారని తెలిపారు.కోట్ల రూపాయలు భూములు ఆక్రమించు కుంటూ ఉంటే రెవెన్యూ అధికారులు పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని వాపోయారు. అదేవిధంగా తిరుచానూరు పంచాయతీ యోగిమాల్లవరం గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 1/1,1/2 చెరువును కూడా ఆక్రమిస్తుంటే రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకున్నటువంటి పరిస్థితి లేదని స్పష్టం చేశారు.ఆ రెండు చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

విమానాశ్రయ డైరెక్టర్ బసవరజును సన్మానించిన టాక్సీ డ్రైవర్లు

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయ నూతన డైరెక్టర్ బసవరజును విమానాశ్రయ టాక్సీ డ్రైవర్లు సాలువా కప్పి సన్మానిం చారు. అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం నూతనంగా డైరెక్టర్ గా భాధ్యతలు చేపట్టిన బసవరజును ప్రీపెయిడ్ టాక్సీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్. షఫీ, యూనియన్ సెక్రటరీ ఎస్. రిజ్వాన్ ఆధ్వర్యంలో సభ్యు లు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సి.నందకుమార్,షఫీ,నూరుల్లా, షాను, నవీన్, దస్తగిరి, సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ జాతరలో పాల్గొన్న నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : డక్కిలి మండలం లోని వడ్డీపల్లి లో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి జాతర ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్న.ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైసిపి నాయకులు కనిగిరి రాంప్రసాద్ రెడ్డి చౌకల కృష్ణయ్య ఈ కార్యక్రమంలో దక్కిలి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ బాలాంజనేయ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి ఈఓ

విశాలాంధ్ర - తిరుమల : హనుమజ్జయంతి ఉత్సవాల్లో చివరి రోజైన గురువారం ఉదయం తిరుమల ఆకాశగంగలోని శ్రీ అంజనాదేవి, శ్రీ బాలాంజనేయస్వామివారికి టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ అంజనాదేవికి, శ్రీ బాలాంజనేయ స్వామివారికి విశేషంగా అభిషేకం చేశారు. అలాగే , శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ కు ఆకాశగంగ తీర్థంలో చక్రస్నానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిటిడి వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, శ్రీవారి ఆలయ పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు రెండు నూతన సర్వీసులు : డీఎం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రైల్వే స్టేషన్ నుండి తిరుమలకు రెండు నూతన బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జీ. వెంక టేశ్వర్లు తెలిపారు. గురువారం గూడూరు ఆర్టీసీ డిపోలో నూతన సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీ కుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రతి రోజూ ఉదయం 11-45 గంటలకు ఒక సర్వీసు, రాత్రి 8 గంటలకు మరో సర్వీసును నడపనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాపా నాయుడుపేట పిహెచ్సి ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర - ఏర్పేడు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాపా నాయుడుపేట ను డిస్ట్రిక్ట్ సర్వేలన్స్ ఆఫీసర్ మరియు మైక్రో లెవెల్ మానిటరింగ్ ఆఫీసర్, డాక్టర్. పి. హర్షవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్ని కార్యక్రమాలపై రివ్యూ చేసి ఏ సచివాలయము తక్కువ పెర్ఫార్మెన్స్ ఉన్నదో వారిని రెండు రోజుల లోపు మీ పర్సంటేజ్ ని ఇంప్రూవ్ చేసుకోవాలని ఎన్సిడి సిడి ఐడిలు కచ్చితంగా ప్రతిరోజు పదికి తగ్గకుండా జనరేట్ చేయాలని, వికృతమాల సచివాలయంలో పిల్లల ఆధార్ ఐడిలు అప్డేషన్ కార్యక్రమము కోసం ఎంపీడీవో సార్ తో మాట్లాడి స్పెషల్ డ్రైవ్ పెట్టించి ఎన్సీడీసీడీ ఐడీలను పూర్తి చేయాలని తెలియజేశారు. ప్రతి కార్యక్రమాన్ని ఉదయం 12 గంటల లోపు గ్రామాల్లో పర్యటించి సేవలు అందించి సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమంలో ఏఏ పారామీటర్స్ అనుసరించా లో ముందుగానే వాళ్ల టార్గెట్ ని తెలుసుకొని 100 శాతం సాధించాలని సూచించారు. ప్రమాదకర గర్భవతులను కచ్చితంగా ఒక వారం ముందు పంపించాలని తెలియజేశారు. ఎం. ఆర్ టీకాలు తక్కువ శాతం ఉన్నందున శనివారం లోపు 95శాతం స్పెషల్ డ్రైవ్ పెట్టి పూర్తి చేయాలని డాక్టర్. అభిజ్ఞ గారికి సూచించారు. అన్ని సర్వీసులు బాగా అందిస్తున్నారు కానీ, ఒకటి రెండు సర్వీసులు తగ్గిన మనం 100.శాతం విజయం సాధించినట్లు కాదని ప్రతి ఒక్కరూ వాళ్లకు నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఏఎన్ఎంలు , సిహెచ్ ఓస్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.అభిజ్ఞ డాక్టర్.సాయి హరిణి పీహెచ్ఎం సరోజమ్మ హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.టాటా బాయి. మంజుల ఏఎన్ఎంలు సిహెచ్వోలు, ఓపి సిబ్బంది పాల్గొన్నారు.

రవాణ రంగంపై పెంచిన

త్రైమాసిక పన్నును రద్దుచేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - తిరుపతి : రవాణ రంగంపై పెంచిన త్రైమాసిక పన్నును రద్దు చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక తిరుపతి జిల్లా ఆర్.టి.ఎ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ టాక్సీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు ధర్నానుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా రవాణ రంగంపై త్రైమాసిక పన్నును 80 శాతం పెంచడంతో ట్యాక్సీ, ఆటో, ట్రాన్స్పోర్టు తదితర రంగాలపై పెను భారం పడనున్నదని అన్నారు. కరోనా నుంచి ఇంకా కొలుకోని కార్మికులపై ఇలాంటి భారం మోపడంతో భయందోళనకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో అలాడుతుంటే రవాణ రంగంపై త్రైమాసిక పన్ను పెంచడం రాష్ట్ర వ్యాపితంగా వున్న రవాణా రంగ కార్మికులు వ్యతిరేకిస్తున్నారు. అలాగే అనేక సమస్యలతో రవాణ రంగ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రింది డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు 1.రవాణ రంగంపై పెంచిన త్రైమాసిక పన్నును రద్దు చేయాలి. 2.కరోనా సమయంలో వసుళ్ళు చేసిన త్రైమాసిక పన్నును వాణిజ్యవాహన యాజమానులకు తిరిగి చెల్లించాలి. 3. కరోనా సమయంలో మారిటోరియం పేరుతో వసూళ్లు చేసిన ట్రూ అప్ చార్జీలు, అదనపు వడ్డీలను వెంటనే రద్దు పరిచి వాహన యాజమానులకు తిరిగి చెల్లించాలి. 4. తిరుపతి నగరంలో అనాధికారికంగా అడ్డగోలుగా (కపిలతీర్థం, ఇస్కాన్, గోవిందరాజుల గుడి) రోడ్డుమీద అగివున్న వాహనం దగ్గర నుంచి దౌర్జన్యంగా అసాంఘికంగా వసూళ్ళ చేస్తున్న పార్కింగ్ రుసుంను రద్దు చేయాలి. 5. వాణిజ్య పన్నులు చెల్లిస్తున్న వాహనంకు అదనపు పన్ను అనగా టోల్ ట్యాక్సీ, పంచాయితీ పార్కింగ్ నుంచి మినహాయించాలి. 6. రవాణ కార్మికులకు వారి వారి ప్రాతిపధికన ఆటో, ట్యాక్సీ మరియు ట్రాన్స్పోర్టులకు కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి. 7. రవాణ రంగకార్మికులకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి. 8. వేగనియంత్రణ సూచీలు ఏర్పాటు చేయకుండా వేగనియంత్రణ పెనాల్టీలు విధించకుడదు. 9. పబ్లిక్ ప్రాంతాలలో రవాణా కార్మికులు విశ్రాంతి వసతి సదుపాయాలను కల్పించాలి. 10.రవాణ రంగ కార్మికులు ప్రమాధభీమా సౌకర్యం ఏర్పాటు చేయాలి. ప్రమాధ భీమా క్రింద రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలని తెలిపారు.

విశ్వబ్రాహ్మణ సంఘంకు నిత్య అన్నదానానికి స్థలం కేటాయించండి

- శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ కు వినతిపత్రం అందించిన సంఘ సభ్యులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విశ్వబ్రాహ్మణ సంఘంకు నిత్య అన్నదానానికి స్థలం కేటాయించాలని కోరుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు గురువారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం కోసం పలు రాష్ట్రాలు నుంచి స్వామి అమ్మవార్ల దర్శనార్థం కోసం లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారని, వీరి కోసం విశ్వబ్రాహ్మణ సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల కోసం నిత్య అన్నదానం సత్రం స్థలం కేటాయింపు కోసం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కి విశ్వబ్రాహ్మణ సంఘం తరపున వినతి పత్రం సమర్పించామన్నారు. .శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు పలు రాష్ట్రాల నుంచి స్వామి అమ్మవార్ల దర్శనార్థం కోసం లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారని, అంతే ముఖ్యంగా రాహు కేతు సర్ప దోష పూజలు కోసం అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని, భక్తుల కోసం విశ్వబ్రాహ్మణ సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం సత్రం స్థలం కేటాయింపు కోసం వినతి పత్రం సమర్పించారన్నారు. ఈ విషయాన్ని వచ్చే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విశ్వబ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కు అనునిత్యం లక్షణాది మంది భక్తులు స్వామి అమ్మవారు దర్శనానికి విచ్చేస్తుంటారని, మా యొక్క విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దాన్ని కలవడం జరిగిందని, సంఘం తరపున నిత్యానదానానికి స్థలం కేటాయింపు కోసం కలవడం జరిగిందని, దీనికి ఛైర్మన్ సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కలిసి వినతి పత్రం సమర్పించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం ఆచారి, పట్టణ ప్రముఖులు కొండూరు నంద, ఎం.చంద్ర, వెంకటేష్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వెంకటేష ఆచారి, బాల, బ్రంహయ్య, ఆచారి, బి.చంద్ర, నాగరాజు, శంకర్ ఆచారి, ఆనంద్ ఆచారి, ప్రసాద్ ఆచారి. తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా.. పరుగులు - పోటాపోటీగా తలపడిన జట్లు

- దూసుకుపోతున్న గ్రామీణ క్రీడాకారులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : క్రికెట్ బ్యాట్ చేత బట్టి విజయమే లక్ష్యంగా పరుగులు తీస్తున్నారు గ్రామీణ క్రిడాకారులు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట వేదికగా గత ఐదు రోజులుగా జరుగుతున్న వైఎస్ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్ (చంద్రగిరి ఐపీఎల్)లో క్రీడాకారులు గెలుపు కోసం పోరాడుతూ బంతులను బౌండరీలు దాటిస్తున్నారు.బ్యాట్స్ మెన్స్ పరుగులు వర్షం కురిపిస్తూ ఆద్యంతం ఉత్కంఠతకు తెర లేపారు.గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ లు సాయంత్రం 6 గంటల వరకు సాగాయి.వైఎస్ఆర్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 16 గ్రౌండ్లలో 13 గ్రౌండ్లు క్రీడాకారులతో నిండుతున్నాయి.ఒక్కో గ్రౌండ్ లో నాలుగు మ్యాచ్ లు చొప్పున 52మ్యాచ్ లు నిర్వహించారు.పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి మెడల్స్,సర్టిఫికెట్ లను అందించారు.ఆట ప్రారంభం సమయంలో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి క్రిడాకారులు అందరికీ కిట్లు పంపిణీ చేశారు.విజేతలకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.పాకాల మండలం కూరపర్తి వారి పల్లికి చెందిన క్రీడాకారుడు మల్లికార్జున 15 బంతులకు 72 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు.బ్యాట్ చేతబట్టి పది సిక్స్ లు మూడు ఫోర్లుతో బంతులను బౌండరీలు దాటించి మెరుపులు మెరిపించాడు.అంతేకాక వరుసగా ఆరు బంతుల్లో ఆరు సిక్స్ లు కొట్టి జట్టును విజయం వైపు నడిపించాడు.పది ఓవర్లుకు 201 పరుగుల సాధించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు.టోర్నీ ప్రారంభం నుంచి గ్రామీణ ప్రాంత క్రీడాకారులు చిచ్చర పిడుగుల్లా దూసుకుపోతూ పరుగుల పరంపరను యధావిధిగా కొనసాగిస్తున్నారు.

బహదూర్ను సన్మానించిన టాక్సీ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయ నూతన సి.ఐ.ఎస్.ఎఫ్. కమాండెంట్ కున్వర్ బహదూర్ విమానాశ్రయ టాక్సీ యూనియన్ నాయకులు సాలువా కప్పి సన్మానించారు. అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం నూత నంగా సి.ఐ. ఎస్.ఎఫ్. కమాండెంట్ గా భాధ్యతలు చేపట్టిన కున్వర్ బహదూర్ ప్రీపెయిడ్ టాక్సీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్. షఫీ, యూనియన్ సెక్రటరీ ఎస్. రిజ్వాన్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సి. నందకుమార్, షఫీ, నూరుల్లా, షాను, నవీన్, దస్తగిరి, సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి అంబళ్లు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: పట్టణం లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి తిరునాళ్ళు సందర్భముగా ముందుగా తొలిచాటిం పుకు ముందు జరిగే వేడుకల్లో భాగంగా అమ్మణ్ణికి అంబళ్లు పోసే కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభం అవుతుంది, శుక్రవారం నాడు సూళ్లూరు, ఇందిరానగర్, జాన్సీనగర్ ,బజారు వీధి వాసులంతా అంబళ్లు పోయాలని , ఆదివారం గాండ్ల వీధి ,సాయిన గర్,మహాదేవయ్య నగర్,రాఘవయ్య పేట,కోలమిట్ట,ఇసుకమిట్ట ,మంగళవారం రోజున కసారెడ్డి పాలెం,దేగలపాలెం, బాపూజీకాలనీ ,రాజీవ్ నగర్ ప్రాంత వాసులు అంబళ్లు పోసేవిదంగా కార్యక్రమాన్ని రూపొందించారు. జెట్టి వేణు యాదవ్, మీజరు రామకృష్ణారెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు ముప్పాళ్ళ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియంత పాలనలో చంద్రగిరి

- వ్యవస్థలన్నీ స్థానిక ప్రజాప్రతినిధి గుప్పెట్లో

మేల్కోనొకపోతే అంధకారంలోకే - మఠం భూములపై కన్నేసిన వైసీపీ

"మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో పులివర్తి నాని





విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి,సంక్షేమం గాలికి వదిలేసిందని ముఖ్యంగా చంద్రగిరిలో నియంత పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని విమర్శించారు.తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీలో జరిగిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" 28వ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పెట్టారు.యువకులు బాణా సంచా మోతతో హోరెత్తించారు.మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు.పులివర్తి నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ ముందుకు కార్యక్రమాన్ని కొనసాగించారు.గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్లో నిత్యావసర ధరలు పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇసుక మాఫియాతో వైసిపి నాయకులు కోట్లు సొమ్ము వెనకేసుకుంటున్నారని విమర్శించారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారన్నారు.దేశంలోనే ఎక్కువగా అప్పులు బాధలతో ఆంధ్రప్రదేశ్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు.స్థానిక నేత అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తూ మౌళిక సదుపాయాలు లేని నియోజకవర్గంలా చంద్రగిరిని తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మంచిరోజులు వస్తాయన్నా రు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వ వ్యవస్థలు అన్ని స్థానిక ప్రజాప్రతినిధి గుప్పెట్లో ఉంచుకుని ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు.నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని హితవు పలికారు. సమస్యలకు పరిష్కారం చూపడంలో వైసీపీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పేరూరు గ్రామస్తులు డ్రైనేజీ,రోడ్లు,ఫించన్ సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.ఇప్పటికైనా మేల్కొనక పోతే అంధకారంలోకి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నారా చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

మఠం భూములపై కన్నేసిన వైసీపీ...: పేరూరు పంచాయితీలో ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్న మఠం భూములను వైసీపీ నాయకులు కాజేసేందుకూ ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు పులివర్తి నాని దృష్టికి తీసుకువచ్చారు.బాధితులు కలిసి కట్టుగా వస్తే ముందుండి పోరాటం చేస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు.అలాగే వదిలేస్తే పట్టా భూములు కూడా వదలరని మండిపడ్డారు.ఆక్రమణలపై నివేదిక తయారు చేస్తున్నామని అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తానని మరోసారి స్పష్టం చేశారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



సమాజంలో రుగ్మతలు నాటికలతో దూరం : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - గూడూరు : నాటక రంగం సమాజంలో అనేక రుగ్మతలను తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరుస్తాయని నేటి ఆధునిక ప్రపంచంలో గూడూరు సంస్కృతి సమ్మేళనం ఈ నాటక పోటీలు కొనసాగించడం అభినందనియమని స్థానిక సంస్థల ఎమ్మెల్సే మేరీగా మురళి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో సంస్కృతి సమ్మేళనం ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుంచి జాతీయస్థాయి సాంఘిక పోటీలు జరుగుతున్నాయి చివరి రోజు కొప్పోలు వారి పక్కింటి మొగుడు నాటిక అలరించింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్స్ మేరీగా మురళి సిన హీరో భానుచందర్, అమరావతి కృష్ణారెడ్డి విచ్చేసి నాటికను తిలకించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శనగా ఎన్నికైన అతితం నాటిక కళాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెలి మేరీగా మురళి మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను తొలగించేందుకు నాటకాలు ఎంతగానో దోహదపడుతాయని ప్రేక్షకులు నాటకాలను ఆదరించాలని సూచించారు ఎంతో ఉన్నత స్థాయి ఉద్యోగాలు. చేస్తున్న వారు కూడా నాటికలలో నటించడం కళలపై వారికున్న మక్కువ అభినందనియమని అన్నారు సిన్ని హీరో భానుచందర్ మాట్లాడుతూ నాటికలకు ఆదరణ ఎప్పటికి తగ్గదని సరైన వసతులతో నాటక పోటీలు నిర్వహిస్తే కళాభిమానులు తప్పకుండా వస్తారని అన్నారు సంస్కృతి సమ్మేళనం ప్రతి సంవత్సరం నాటక పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అని ప్రజలు కళాభిమానులు వట్టిన ప్రొత్స హించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి చెంచురామయ్య, ముని గిరిష్ , బాలకృష్ణం రాజు, నాగేశ్వరరావు, ప్రసాద్, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, బానా శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐకేఎంఆర్ ఫామ్‌లు అధినాయకుల దృష్టికి

నియోజకవర్గ సమస్యలపై వినతుల వెల్లువ - టీడీపీ అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కారం

మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల నుండి సేకరించిన సమస్యలను ఐకేఎంఆర్ ఫామ్స్‌లో నింపి తిరుపతి పార్లమెంటు హెడ్ క్వార్టర్స్‌కు పంపించనున్నట్లు గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని గమళ్లపాలెంలో ఉన్న టీడీపీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ముగింపులో భాగంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు తెలిపిన సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా గూడూరు నియోజకవర్గంను తిరుపతి జిల్లా నుండి తొలగించి నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రజలు తెలిపారన్నారు. గూడూరు 1వ, 2వ పట్టణంను కలిపే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరారన్నారు. గూడూరు పెద్ద చెరువు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్, పార్క్ ఏర్పాటు చేయడం, గూడూరు పట్టణం బస్టాండ్ నుండి చిల్లకూరు హై వే వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, నిమ్మ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రకృతి వైపరీత్యాల నుండి వాటిని పరిరక్షించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, గూడూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరారన్నారు. దీంతోపాటు వాకాడు స్వర్ణముఖి బ్యారేజి గేట్ లెవెల్ ఎత్తు పెంచి, 2 టీఎంసీల నీటిని తెలుగు గంగ ద్వారా శాశ్వత కేటాయింపు చేయించాలని, వాకాడు మండలం స్వర్ణముఖి నది నుండి దుగరాజపట్నం చెరువు వరకు కాలువ ను ఏర్పాటు చేయాలని, వాకాడు మండలంలోని తీర ప్రాంతాలలో రోడ్లు వేయుటకు అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయించాలని, చిల్లకూరు మండలంలో అక్రమ సిలికా మైనింగ్ వలన సముద్ర తీర ప్రాంతాల ప్రజలు త్రాగు నీటికి, వ్యవసాయానికి నీరు సరిగా అందటం లేదని, చిల్లకూరు మండలంలో 11 వేల ఎకరాలలో పరిశ్రమలను ఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ హబ్ గా చిల్లకూరు మండలంను తీర్చి దిద్దాలని, పరిశ్రమలు ఏర్పాటు చేయలేని పక్షంలో భూములను నిరుపేదలకు అందించాలని, చిల్లకూరు మండలంలో సిలికా అక్రమ రవాణాను అడ్డుకోవాలని, కోట పట్టణంలో రోడ్ విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, కోటను మునిసిపాలిటి చేయాలని, చిట్టమూరు మండలం యల్లసిరి గ్రామంలో రిజర్వాయర్ ను ఏర్పాటు చేయడం వలన 45 చెరువులకు నీరు అందుతుందని, చిట్టమూరులో చెక్ డ్యాం ఏర్పాటు చేయడం వలన మోటర్లకు నీరు అంది, 10 వేల ఎకరాలకు నీరు అందుతుందని, మండలంలో పండించిన పంటను నిల్వ చేసుకోడానికి గిడ్డంగి భవనం ఏర్పాటు చేయాలని, గూడూరు మండలంలో ఇళ్ళ నిర్మాణం కొరకు నెర్నూరు గ్రామం - కైవల్య నది దగ్గర ఇసుక రీచ్ కు పర్మిషన్ ఇవ్వాలని ప్రజలు కోరారన్నారు. ఆయా సమస్యలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తామన్నారు. అలాగే ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకె ళతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్య దర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు %వీణ% అబ్దుల్ రహీమ్,పచ్చవ వెంకటేశ్వర్లు నాయుడు, లక్కు లక్కు కృష్ణ రెడ్డి,ఏసుపాక పెంచలయ్య,పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రణీత్ యాదవ్,నియోజకవర్గ యువత అధికార ప్రతినిధి వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల గోడపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్ర తమిళ ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మ వారి బ్రహ్మోత్సవాలు జూన్ 8వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగునున్నట్లు ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి గోడపత్రాన్ని ఆలయం నందు సులూరుపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదగా ప్రారంభించాను. ఈ సందర్భంగా శాసనసభ్యులు సంజీవయ్య మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలను అందరం కలిసి వైభవంగా జరపాలని తెలిపారు. తెలుగు తో పాటు తమిళంలో ముద్రించిన గోడపత్రాలను కూడా అని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థాన ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచం దర్ రెడ్డి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కువైట్ రోడ్డు ప్రమాదంలో వెంకటగిరి వాసి మృతి

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణానికి చెందిన పఠాన్ సర్దార్ కువైట్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈనెల 10వ తేదీ నాడు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న పఠాన్ సర్దార్, కారులో వెళుతుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని మృతి చెందారు.. ఆలస్యంగా విషయం తెలియడంతో వెంకటగిరి లోని తల్లిదండ్రులతో పాటు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగితేలుతున్నారు.